సంధ్యావందనము

మరియు

యజ్ఞోపవీత ధారణవిధి

వ్యవస్థాపకులు :

శ్రీ గాయత్రీ బాబా

శ్రీ గాయత్రీ సాహిత్య విజ్ఞాన కేంద్రము

ఆర్యాపురం, మధ్యవీధి, రాజమండ్రి-4

ఆశ్వీయుజము

ప్రతులు : 2000

ముద్రణ :

లలితాంబికా ప్రింటర్స్

ఇన్నీసుపేట ఆంధ్రా బ్యాంకు వెనుక

రాజమండ్రి - 533 101

ఫోన్ : 71079

సర్వహక్కులు
సంకలనకర్తవి

వెల రు. 6-00

శ్రీ గాయత్రీ మంత్రము

ఓమ్ భూర్భువ స్సువః తత్సవితుర్వ రేణ్యమ్

భర్గోదేవస్య ధీ మహీధియోయోనః ప్రచోదయాత్.

ఓం - ప్రణవాత్మకమైన పరమాత్మ, భూః- ప్రాణమునకు ప్రాణము, భువః - సర్వదుఃఖములను పోగొట్టి: సువః - సమస్త సుఖముల నిచ్చునట్టి, యాత్ - ఏ పరమాత్మ; నః-మాయొక్క; ధియః - బుద్ధులను; ప్రచోదయాత్ - ప్రేరణ చేయునో; తత్ - ఆ; సవితుః - సర్వజగత్తులను సృష్టిచేయు; దేవస్య - దివ్య మహిమగల యా పరమాత్మయొక్క; వరేణ్యమ్ - మిక్కిలి శ్రేష్ఠమై కోరదగిన; భర్గః - సర్వదుఃఖనాశకరమగు శుద్ధ స్వరూప మును; ధీమహి - ధారణ చేయుదుముగాక.

ప్రణవస్వరూపుడును, అన్నిటికాధారమైనవాడు; అంతట నిండియుండువాడును, సర్వేంద్రియములను ప్రకాశింపజేయు వాడును, సృష్టి స్థితి లయ కారణభూతుడును, సమస్త దుఃఖము లను పోగొట్టి సర్వసుఖముల నిచ్చునట్టి స్వయం ప్రకాశమైన వాడును నగు పరమాత్మనకు మా నమస్కారములు.

గాయత్రీ ఛందస్సు - అనుష్టుప్ శ్లోకము - మంత్రద్రష్ట; విశ్వామిత్ర మహర్షి.

ఓం తత్ సత్.

మహామృత్యుంజయ మంత్రము

ఓం త్ర్యంబకం యజామహే
సుగంధిం పుష్టి వర్ధనమ్
ఉర్వారుక మివ బంధనాత్
మృత్యోర్ముక్షీయ మామృతాత్ ॥

తా॥ దోసకాయను తొడిమనుండి సులువుగా త్రుంచి వేసినటుల, మృత్యుబంధమునుండి మమ్ముద్ధరించి అమరత్వ మొసంగుటకు సర్వజీవులకు పోషణకర్తయు, దివ్యపరిమళము గల దేహము గలవాడు అగు ముక్కంటిని ఆరాధించెదము.

[ఈ మృత్యుంజయ మంత్రము ప్రాణముల నివ్వసమర్థమైనది రోగములు నివారించుటలో, ప్రమాదములను తొలగించుటలో దీనికి పెట్టినది పేరు. ఇది రోగములన్నింటికి వజ్రాయుధము వంటిది. ఇది మృత్యువును జయించు మంత్రము,

ప్రతిదినము భక్తిశ్రద్ధలతో ఈ మంత్రమును కనీసము 108 సార్లు జపించినచో, ఏవిధమైన ప్రమాదమువలన అపమృత్యు భయములేకుండ కాపాడుటయేగాక, దీర్ఘాయువును, శాంతి సౌఖ్యములను ప్రసాదించును.

ఇంతేగాక ఇది మోక్షప్రదమగు మంత్రముకూడా. ఇది పరమశివుని మంత్రము. నిరంతరము జపించువారికి అమరత్వమునుగూడ ప్రసాదింపగలడు.]

సమ్రృత్యాచమనం కృత్వా

ఈ మంత్రం మూడుకాలములయందు నుపయోగం కావలయును.

(దధిక్రావ్ణో అకారిషం. జిష్ణో రశ్వస్య వాజినః. సురభినోముఖాకర త్ప్రణఆయూగ్ంషి తారిషత్), ఓమ్ ఆపోహి ష్ఠేత్యాదిః హిరణ్యవర్ణా శ్శుచయః పావకాః యాసు జాతః కశ్యపో యాశ్వింద్రః అగ్నిం యా గర్భం దధిరే విరూపాస్తాన ఆ పశ్శగ్గ్ స్యోనాభవంతు) (యాసాగ్ం రాజా వరుణోయాతి మధ్యేసత్యానృతేఽవపశ్యఞ్జనానాం మధుశ్చుత్య శ్శుచయో యాః పావకాస్తాన ఆపశ్శగ్స్యోనా భవంతు) యాసాందేవాదివి కృణ్వంతి భక్షం యా అంతరిక్షే బహుధా భవంతి యాః పృధివీం పయసోం దంతి శుక్రాస్తాన ఆప శ్శగ్స్యోనాభవంతు) శివేన మా చక్షుషా పశ్యతాప శ్శివయా. తనువోపస్పృశత త్వచంమే సర్వాగ్ం అగ్నిగ్ం రప్సుషదోహువేవో మయి వర్చో బలమోజో నిధత్త ద్రుపదాదివ ముంచతు ద్రుపదాదివేన్ముముచానః స్విన్న స్నాత్వీ మలాదివ, పూతం పవిత్రేణేవాజ్యం ఆప శ్శుంధంతు మైనసః.

చేత నీరు గ్రహించి పై మంత్రమునుచెప్పి ఆఘ్రాణించి విడువవలెను.

ప్రాత సూర్యోపస్థాన మంత్రము

మిత్రస్య చర్షణీ ధృతశ్శవో దేవస్య సానసిం సత్యం చిత్రశ్రవ స్తమం మిత్రోజనాను యాతయతి, ప్రజానన్ మిత్రో దాధార, పృథివీముతద్యాం మిత్రః కృష్టీరనిమిషాభిచష్టే, సత్యా యహవ్యంఘృత వద్విధేమ, ప్రసమిత్రమర్త్యో అస్తు ప్రయస్వా న్యస్త ఆదిత్య శిక్షతివ్రతేన నహన్యతే నజీయతే త్వోతోనైన మగ్ంహో అశ్నోత్యంతితోనదూరాత్.

మాధ్యాహ్న సూర్యోపస్థాన మంత్రము

ఆసత్యేన రజసావ ర్తమానో నివేశయన్నమృతం మ ర్త్యఞ్చ హిరణ్యయేన సవితా రథేనదేవోయాతి భువనాని పశ్యన్ ౧॥ ఉద్వయంతమసస్పరి పశ్యంతో జ్యోతిరు త్తరం - దేవం దేవత్రా సూర్యమగన్మజ్యోతిరు త్తమమ్ ౩ ఉదుత్యం జాతవేదసం దేవం వహంతికేతవః - దృశేవిశ్వాయ సూర్యమ్॥ చిత్రం దేవానాముదగా దనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః ఆప్రాద్యావాపృథివి అంత రిక్షగుం సూర్య ఆత్మాజగతస్తుషశ్చ ॥౪ తచక్షుర్దేవహితం పురస్తా చ్ఛుక్ర ముచ్చరత్ । పశ్యేమశరదశ్శతం జీవేమ శరదశ్శతం నన్దామ శరదశ్శతం మోదామ. భవామశరదశ్శతం శృణు వామశరదశ్శతం ప్రభవామ శరదశ్శతం అజీతాశ్యామ శరదశ్శతం జ్యోక్చ సూర్యం దృశేయ ఉదగాన్మహతో౽ర్ణ వాద్విభ్రాజమాన స్సరిరస్య మధ్యాత్స మావృషభో లోహితాక్షః స్సూర్యో విపశ్చిన్మ నసాపునాతు.

సాయంకాలమందు

ఓం ఇమం మేవరుణ శ్రుధీహవ మద్యాచ మృడయ. త్వామవస్యురాచకే తత్వాయామి బ్రహ్మణావంద మాన స్తదా శా స్తే యజమానోహవిర్భిః అహేడ మానోవరుణేహబోధ్యురుశగ్ం సమాన ఆయుః ప్రమోషీః యచ్చిద్ధితే విశోయథా ప్రదేవ వరుణ వ్రతం. మీనిమసిద్య విద్యవి॥ ౧ యత్కించేదం వరుణ దైవ్యేజనేభిద్రోహం మనుష్యాశ్చరామసి అచి త్తీయ త్త వధ ర్మాయు యోపిమమాన స్తస్మాద్దేన సోదేవరీరిషః॥ కితవాసో యద్రిరిపుర్నదీవి యద్వాఘా సత్యముతయన్న విద్మః సరాధా విష్యశిథి రేవదేవా ఉథాతేస్యామవరుణ ప్రియాసః ॥

శ్రీ గాయత్రీ హృదయమ్

శ్లో॥ దేవాశ్చ హృదయం ప్రోక్తం నారదాథర్వణేస్ఫుటమ్
తదేవాహం ప్రవక్ష్యామి రహస్యా తిరహస్యకమ్ ॥

ద్యౌర్మూర్ధ్ని దైవతం దంతపజ్త్తౌ వశ్వినౌ, ఉభే సంధ్యే చోష్ఠయో ముఖేఅగ్నిః జిహ్వాయాం సరస్వతీ, గ్రీవాయాంతు బృహస్పతిః స్తనయో ర్వసవోష్టౌ. బాహ్వోర్మరుతః, హృదయే పర్జన్యః, ఆకాశ ముదరే, నాభ్యామంతరిక్షమ్, కట్యో రింద్రాగ్నీ జఘనే విజ్ఞానఘనః ప్రజాపతిః కైలాసమలయా వూర్వోః, విశ్వే దేవా జాన్వోః, జంఘయోః కౌశికః గుహ్య అయనే. ఊరౌ పితరః, పాదయోః, పృథివీ, వనస్పతయోంగుళీషు ఋషయో రోమసు, నఖేషు ముహూర్తాని అస్థిషు గ్రహాః, అసృఙ్మాంసయో ఋతవః సంవతరావై నిమిషే అహోరాత్రయో రాదిత్యశ్చంద్రమాః ఏవం రూపాం ప్రవరాం దివ్యాం గాయత్రీం సహస్రనేత్రాం శరణ మహం ప్రపద్యే.

ఓం తత్సవితుర్వరేణ్యాయ నమః
ఓం తత్పూర్వాజయాయ నమః
ఓం తత్ప్రాతరాదిత్యాయ నమః
ఓం తత్ప్రాతరాదిత్యప్రతిష్ఠాయై నమః

యజ్ఞోపవీత ప్రాముఖ్యము

దైవ దుర్విపాకము కారణముగా నీనాడు మన హిందూ సంస్కృతి పతనోన్ముఖము గావింపబడుచున్నది. కొందఱు మహానుభావులు భౌతికవాదపు బాహ్యస్వరూపమును గాంచి ముగ్ధులై మన పవిత్ర సంస్కృతిని అంతరింపజేయుటకు నడుము కట్టుకొనుచున్నారు. వారు శిఖాయజ్ఞోపవీతములను డాల్చుటవలన నొరగబడునదేమి ? యని కుతర్కములను సృష్టించుచున్నారు. యజ్ఞోపవీతమే భారతీయుల పతనానికి ముఖ్యకారణమని వారి భావన. కాని యీ యజ్ఞోపవీత ధారణమన్నది నిరర్థక విధానము గాదు. దీని వెనుకగూడ తగినంత ప్రయోజనము. నర్థము నున్న దనుట నిర్వివాదము. నేటి మన భారతీయ రాజ్యాంగమునకు త్రివర్ణ పతాక ప్రతీకమైయున్నది. అందు మూడు రంగులు. నడుమ ధర్మ చక్రమున్నదిగదా ! అవి యెందులకు అని ప్రశ్నింపగా దానికి మనమొక విశిష్టమైన ప్రత్యేకార్థమును జెప్పుకొనుచున్నాము. అట్లే యజ్ఞోపవీత విషయమునగూడ మనము తెలిసికొనవలసిన ప్రత్యేకార్థమున్నది.

యజ్ఞోపవీతమునందు 96 బెత్తల దారముండును. (అర నితి చుట్టుకొలత) బ్రహ్మవర్చస్సు గలవాడు గావలెనన్న బ్రాహ్మణ బాలకునకు అయిదవయేట నుపనయన సంస్కారము

చేయింపవలెను. దీని యంతరార్థమిది – మానవుని యాయువు 100 ఏండ్లుగదా ! బాలకున కుపనయన సంస్కారము గావింపవలసినది. అనగా నా బాలకుడు ఇంక 96 ఏండ్లు జీవింపవలసియుండునుగదా ! అందుచేతనే 96 బెత్తలు నతని 96 యేండ్ల ఆయువునకు సంకేతము. ఆ కారణముననే సర్వకాలములందును యజ్ఞోపవీతము ధరింపబడుచున్నది. యజ్ఞోపవీతమునందు ప్రతి ముడియందు 3 దారములుండును. అందు ఒక్కొక్కటి 3 పోచలతో పేనబడియుండును. అనగా $3 \times 3 = 9$ గుణములగును. మన శరీరము అష్టచక్రములు నవద్వారములును గలదని యథర్వణవేదము చెప్పుచున్నది. ఈ 9 గుణములును ఆ నవద్వారములకు ప్రతీకములైనవి. ప్రతి ముడియందు 3 దారములుండునని చెప్పితినిగదా! ప్రతి మనుజునకు పితృఋణము, దేవఋణము, ఋషిఋణములని 3 ఋణములుండును. పైన జెప్పిన 2 దారములును ఈ 3 ఋణములును దలపింపజేయబడుచుండును. ఆ మూడు ఋణములను దీర్చుకొనుటకే పంచమహాయజ్ఞముల నాచరింపవలసిన విధానము చెప్పబడినది. మనువుకూడ వీని యాచరణ మనివార్యమని చెప్పియున్నాడు. కావున నీ 3 ఋణములను, పంచమహాయజ్ఞములను హృదయపూర్వకముగా స్వీకరింపక తప్పదు. మనుష్య శరీరములో హృదయము ఎడమవంక నుండునుగావున యజ్ఞోపవీత మెడమ భుజముమీదుగా ధరింపబడుచున్నది. యజ్ఞోపవీతము లేకుండగాకూడా

మానవుడు వ్రతములు మున్నగు పుణ్యకార్యముల నాచరింప వచ్చును. కాని యది యొక రాష్ట్రీయ చిహ్నములేని రాష్ట్రము వలె భాసించును. ఉపనయనమయిన నాటినుండి బాలకుడుతనపై నేదో బాధ్యత వచ్చిపడినట్లును తాను పవిత్రతగన్నవాడననియు దలపోయ నారంభించును. కావున నీ యజ్ఞోపవీతము హైందవ సంస్కృతికి చిహ్నము. ఈ సంస్కారము యుగయుగాలుగా సాగి వచ్చు నుత్తమ సంస్కారము. మహానుభావులగు మహర్షుల చరిత్రలను దలపించు పవిత్ర ప్రతీకము.

"సంధ్యావందనము మరియు యజ్ఞోపవీతధారణ విధి" యను నీ చిన్న పుస్తకమును సంకలనముచేసి యచ్చువేయింప బూను కొన్నవారు శ్రీ గాయత్రీ బాబాగారు. వీరు రాజమండ్రి ఆర్యాపుర ములో నివసించుచున్నారు. అఖిల జగన్మాత శ్రీ గాయత్రీ మహా దేవి పరమానుగ్రహమునకు బాత్రులైనవారు. వీరి సమయమెక్కు వగా దినదినము గాయత్రీ పూజనము, ధ్యానము, యంత్రరచనము, గాయత్రీ సాహిత్య సంకలనము మున్నగు నుపాసనాసంబంధము లగు కార్యక్రమములతోనే సాగిపోవుచుండును. వీరింతకుముందు గాయత్రీ చిత్రావళి, గాయత్రీ నిత్యపూజా విధానము మున్నగు శ్రీ గాయత్రీ అనుష్ఠాన సర్వస్వము అను మంచి పుస్తకమును కొన్నింటి నచ్చువేయించి సాధకుల కందజేసియున్నారు. వీరి

దర్శనమును గోరి నిత్యము దూరప్రదేశయలనుండికూడ పలువురు జనులు వచ్చుచు బోవుచునుందురు. ఇట్టి యధికారము, సర్వాత గలవారిచే ప్రకటింపబడు పుస్తకములు మిక్కిలి యుపాదేయము లైనవని వేరుగా జెప్పనక్కరలేదు. కావున ఆస్తిక్యబుద్ధి గలవా రందరు నీ పుస్తకములవలన సంపూర్ణ ప్రయోజనము నందుకొనగలరని యాకాంక్షించుచున్నారు.

ఇట్లు ఆనంద రామాయణ గ్రంథకర్త.
బులుసు ఉదయభాస్కరము
రా జా న గ ర ము
10-11-85.

భావ ప్రకటన

శ్రీ వేదమాత గాయత్రీమాత కృపవలన ఈ సంధ్యావందనము మరియు యజ్ఞోపవీతధారణవిధి' అను చిరుపొత్తమును మీకు అందజేయగలిగినందుల కెంతయో ఆనందించుచున్నాను. వేదమాత అనుగ్రహమునకు అందరుసు పాత్రులుగావలెనన్నదే నాయీ ప్రచురణ ప్రయత్నముల ప్రధానలక్ష్యము. గాయత్రీమాత అనుగ్రహము వలన ఉత్తర దేశయాత్ర సందర్భములో మనోహరగాయత్రీ తపో భూమిని సందర్శించితిని. పండిత రామశర్మగారు ప్రచురించిన శిఖా యజ్ఞోపవీత ధారణవిధి' అను పుస్తకమును చూచి సంతోషించితిని. తెలుగులో తర్జుమాచేసి యందజేసిన పోడూరు తెలుగు పండిట్ రాంపల్లి శ్రీరామచంద్రమూర్తిగారికి నా ప్రత్యేక వందనములు.

ఈ సంకలనము చేయుటయందు నాకు అన్ని విధముల సహకరించి, అనేక సలహాల నొసంగిన బహు గ్రంథకర్తలు పండిత శ్రీ రాంపల్లి శ్రీరామమూర్తిగారికి, రాజానగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ పండిత బులుసు ఉదయభాస్కరము గారికి బహు పురాణశాస్త్ర గ్రంథకర్తలు బ్రహ్మశ్రీ ధూళిపాళ రామమూర్తిగారికి నా కృతజ్ఞత తెలుపుకొనుచున్నాను.

గాయత్రీ బాబా
గాయత్రీ సాహిత్య విజ్ఞాన కేంద్రము
ఆర్యాపురము, రాజమండ్రి-4.

పుష్పాంజలి

ఓ సత్యపరంజ్యోతీ ! నీవు ఆత్మకు ఆధారరాలవు. బుద్ధికి ప్రేరకురాలవు. ప్రాణమునకు చరాచరములు నీయందు కుదురు కొన్నవి. అన్నియు వదలి సత్య శివసుందరమగు నిన్నే శరణు జొచ్చితిని. నీ దయాదీక్షణముల మాటున నన్ను నిరంతరము పోషింపుము.

ఓ దేవాదిదేవి ! జీవన విధాతవు నీవని యెరుగక నాకు నేనే మార్గదర్శినని యిన్నాళ్ళు పొరబడితిని. నిజమునకు సర్వ శక్తురాలవు నీవేనని యిప్పుడు తెలిసికొంటిని. బలవత్తరమగు అహంకారమయమగు అంధకార మార్గమునందుండి నీ సచ్చిదానంద లోకమునకు ముందడుగు వేయింపుము.

ఓ ఆశ్రిత కామధేనూ ! నా బుద్ధి గుహాయందు జ్ఞాన జ్యోతిని వెలిగింపుము. నా హృదయమందిరము నీకే నివాసభూమి చేసికొనుము. నా జీవితమంతయు నీకే అంకితమై పోవునట్లు ప్రసాదింపుము. నా కరణత్రయము పావనముగ కాయత్రయము పవిత్రముగ కాలత్రయము భవ్యమంగళముగ నడచునట్లు ఆదరింపుము, అనుగ్రహింపుము. ఆశీర్వదింపుము. అభీష్టములిచ్చి రక్షింపుము రక్షింపుము రక్షింపుము. సర్వజగదుపకారముగా నూరేండ్లు మమ్ము పెంచుము.

ధర్మమునుండి మమ్ము జారిపోనీకుము. నిన్ను దెలసి వర్ణింపనేరము.

ఓం తత్సత్



ప్రార్థన

గణానాం త్వాగణపతిగ్ం హవామహే
కవిం కవీనాముపమ శ్రవ స్తమమ్
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆనః శృణ్వన్నూతిభిః సీద సాదనమ్

హరిః ఓమ్, స్నానమొనరించి, మడిబట్టలను ధరించి, భస్మధారణచేసి దర్భాసనముపై వస్త్రమును పఱచి, ఆసీనుడై, పద్మాసనము వేసికొని, తూర్పు లేక ఉత్తరాభిముఖముగా (సూర్యాస్తమానకాలమున పశ్చిమాభిముఖముగ) కుడిచేతివద్ద జలపాత్ర ఉద్ధరిణితోనుంచుకొని సంధ్యావందనము ప్రారంభింపవలెను.

అథము సంధ్యావందనము

మార్జన మంత్రము

శ్లో॥ అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా
యఃస్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః।

(ఈ మంత్రము చెప్పి నీళ్ళు తీసుకొని తలపైన ప్రోక్షణము చేసుకోవలయును.)

ఆచమనము

ఓమ్ కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయస్వాహా, ఓం గోవిందాయనమః, ఓం విష్ణవేనమః ఓం మధుసూదనాయనమః, ఓం త్రివిక్రమాయనమః, ఓం వామనాయనమః, ఓం శ్రీధరాయనమః ఓం హృషీకేశాయనమః ఓం పద్మనాభాయనమః, ఓం దామోదరాయనమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయనమః, ఓం ప్రద్యుమ్నాయనమః ఓం అనిరుద్ధాయనమః, ఓం పురుషోత్తమాయనమః ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయనమః, ఓం అచ్యుతాయనమః, ఓం జనార్దనాయనమః, ఓం ఉపేంద్రాయ నమః ఓం హరయేనమః. ఓం శ్రీ కృష్ణాయనమః.

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః ఏతే భూమిభారకాః ఏతేషామవిరోధేన, బ్రహ్మకర్మ సమారభే ॥ (ఈ మంత్రము చెప్పి నీళ్ళు తీసుకొని భూమిమీద ప్రోక్షించవలెను.)

ప్రాణాయామ మంత్రము

ఓం భూః ఓం భువః ఓగ్ం సువః, ఓం మహాః ఓం జనః ఓం తపః ఓగ్ం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఓం మాపోజ్యోతీరసో అమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్.

(ఐదు వ్రేళ్ళచేత నాసికాగ్రమును పట్టుకొని యీ మంత్రము చెప్పవలెను.)

సంకల్పము

శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా వర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరత వర్షే భరతఖండే .... శకాబ్దే మేరోర్దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య ఆగ్నేయ ప్రదేశే కృష్ణాకావేర్యో ర్మధ్యదేశే శోభనగృహే సమస్తదేవతా బ్రాహ్మణ సన్నిధౌ వర్తమాన వ్యావహారిక చాంద్ర మానేన ప్రభవాది .... సంవత్సరాణాం మధ్యే .... సంవత్సరే....ఆయనే .... ఋతౌ....మాసే.... పక్షే....తిథౌ....శుభ నక్షత్రే శుభయోగే శుభకరణ ఏవం గుణ విశేషణవిశిష్టాయాం .... శుభతిథౌ.

మమ ఉపాత్తసమస్త దురితక్షయద్వారా శ్రీమహావిష్ణు ప్రీత్యర్థం ప్రాతస్సంధ్యాముపాసిష్యే (అనిచేతులు జోడించుకొని నీరు విడువవలెను. మధ్యాహ్నమందు మధ్యాహ్నిక సంధ్యాముపాసిష్యే అనిచెప్పవలెను. సాయంకాలమందు సాయం సంధ్యాముపాసిష్యే అని చెప్పవలెను.)

మార్జన మంత్రములు

1) ఓం అపోహిష్ఠామయోభువః తాన ఊర్జేదధాతన మహేరణాయ చక్షసే యోవశ్శివతమో రసః తస్యభాజయతే హనః ఉశతీరివ మాతరః తస్మా అరఙ్గ మామవః యస్యక్షయాయ జిన్వథ ఆపో జనయథాచనః (నీళ్ళు తీసుకొని యీ మంత్రములు చెప్పి తలమీద ప్రోక్షణ చేసుకోవలయును.)

2) సూర్యశ్చ మామాన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః. పాపేభ్యోరక్షన్తాం, యద్రాత్ర్యా పాపమకారిషం, మనసా వాచా హస్తాభ్యాం, పద్భ్యాముదరేణ శిశ్నా, రాత్రిస్తదవలుంపతు, యత్కించ దురితం మయి. ఇదమహం మా మమృతయోనౌ, సూర్యే జ్యోతిషి జుహోమిస్వాహా, (ప్రాతఃకాలమందు యీ మంత్రముచెప్పి తీర్థము తీసుకొనవలయును.)

దధిక్రావ్ణో

ఆపః పునన్తు పృథివీ పూనాతు మాం. పునన్తు బ్రహ్మణస్పతిః బ్రహ్మపూతా పునాతు మాం. యదుచ్ఛిష్ట

మభోజ్యం యద్వా దుశ్చరితం మమ, సర్వం పునస్తు మా మాపోసతాం చ ప్రతిగ్రహగ్ స్వాహా, (మధ్యాహ్న కాలమందు యీ మంత్రము చెప్పి తీర్థము తీసుకోవలయును.)

అగ్నిశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః పాపేభ్యో రక్షన్తాం. యదహ్నా పాపమకారిష, మనసా వాచా హస్తాభ్యాం, పద్భ్యాముదరేణ శిశ్నా, అహ స్తదవలుమ్పతు, యత్కిఞ్చదురితం మయి, ఇదమహం మా మమృత యోనౌ, సత్యే జ్యోతిషి జుహోమి స్వాహా, (సాయంకాలమందు ఈ మంత్రము చెప్పి తీర్థము తీసుకోవలయును.)

కేశవనామములు చెప్పి, ప్రాణాయామము చేయవలయును.

మమఉపాత్తసమస్త దురితక్షయద్వారా శ్రీమహావిష్ణు ప్రీత్యర్థం ప్రాతఃసంధ్యాం గర్ఘ్య (కాలాతీతవిశుద్ధ్యర్థం) చతురర్ఘ్య ప్రదానమహం కరిష్యే, (అని చేతితో నీళ్ళు విడువవలెను. చెప్ప వలయును.)

(మధ్యాహ్నమందు) మాధ్యాహ్నిక సంధ్యాగత్వేన అర్ఘ్య ప్రదామనహం కరిష్యే (అని చెప్పవలయును.)

(సాయంకాలమందు) సాయంసంధ్యాంగ త్వేనచతురర్ఘ్య ప్రదానమహం కరిష్యే. (కాలాతిక్రమణమైనప్పుడు గాయత్రీ మంత్రము చెప్పి అదనముగా ఒక్కమారు అర్ఘ్య ప్రదానం చేయవలయును.)

అర్ఘ్యప్రదాన మంత్రము

ఓమ్ భూర్భువస్సువః, ఓం తత్సవితుర్ వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్ (అని ప్రాతరర్ఘ్య ప్రదానమంత్రము చెప్పి నాలుగుమార్లు అర్ఘ్యము విడువవలయును.) మధ్యాహ్నమందు - హగ్ంసశుచిష ద్వసుర న్తరిక్ష సద్ధోతావేదిష దతిథిర్దురోణసత్, నృషద్వర సద్ద్యోమసదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ (అని చెప్పి ఒకసారి యున్ను) పిమ్మట.

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్ వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్ (అని చెప్పి రెండు సారులున్ను అర్ఘ్యము విడువవలయును)

(సాయంకాలమందు) ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్ వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి, ధియోయోన ప్రచోదయాత్. (అని చెప్పి నాలుగుసార్లు అర్ఘ్యము విడువవలయును.)

ఉద్యన్తమస్తం యన్తమాదిత్య మభిధ్యాయన్ కుర్వన్ బ్రాహ్మణో విద్వాన్ సకలం భద్రమశ్నుతే, అసావాదిత్యో బ్రహ్మేతి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి యఏవం వేద, అసావాదిత్యో బ్రహ్మ. (చేతిలో నీళ్ళు తీసికొని తలచుట్టుత్రిప్పుచూ విడువవలయును.)

కేశవనామములతో ఆచమనము చేయవలెను. ప్రాణాయామము చేసి.

మమఉపాత్త సమస్తదురితక్షయద్వారా శ్రీమహావిష్ణు ప్రీత్యర్థం ప్రాతఃసంధ్యాంగం యథాశక్తి గాయత్రీమహామంత్ర జపం కరిష్యే. (అని చేతులు జోడించుకొని చెప్పవలయును.)

(మధ్యాహ్నమందు) మధ్యాహ్నిక సంధ్యాంగంయథాశక్తిగాయత్రీమహామంత్రజపం కరిష్యే. (అనిచెప్పవలయును.)

(సాయంకాలమందు) సాయంసంధ్యాంగం యథాశక్తి గాయత్రీ మహామంత్రజపం కరిష్యే. (అని చెప్పవలయును.)

కరన్యాసము

ఓం తత్సవితుః బ్రహ్మాత్మనే అంగుష్ఠాభ్యాం నమః ॥ వరేణ్యం విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః । భర్గోదేవస్య రుద్రాత్మనే మధ్యమాభ్యాంనమః । ధీమహి సత్యాత్మనే అనామికాభ్యాంనమః । ధియోయోనః జ్ఞానాత్మనే కనిష్ఠికాభ్యాంనమః । ప్రచోదయాత్ సర్వాత్మనే కరతల కరపృష్ఠాభ్యాం నమః ॥

అంగన్యాసము

ఓం తత్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయ నమః ॥ రేణ్యం విష్ణ్వాత్మనే శిరసేస్వాహా । భర్గోదేవస్య రుద్రాత్మనే ాయై వషట్ । ధీమహి సత్యాత్మనే కవచాయ హుమ్ ।

ధియోయోనః జ్ఞానాత్మనే నేత్రత్రయాయ వౌషట్ । ప్రచోద
యాత్ సర్వాత్మనే అస్త్రాయ ఫట్ । ఓం భూర్భువస్సువరో
మితి దిగ్బంధః

వ్యాపకాంజలికం తథా

ధ్యానశ్లోకము

శ్లో॥ ముక్తావిద్రుమహేమనీలధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః
యుక్తా మిందునిబద్ధరత్న మకుటాం తత్త్వార్థవర్ణాత్మికామ్
గాయత్రీం వరదాభయాఙ్కుశకశాశ్శుభ్రం కపాలంగదాం
శఙ్ఖం చక్ర మథారవిందయుగళం హస్తైర్వహంతీం భజే॥

శ్లో॥ యో దేవస్సవితాఽస్మాకం ధియో ధర్మాదిగోచరాః
ప్రేరయే త్తస్యయద్భర్గ స్తద్వరేణ్య ముపాస్మహే॥

ముద్రలు

శ్లో॥ వందేసుముఖం సంపుటం చైవ వితతం విస్తృతంతథాద్విము
ఖం త్రిముఖంచైవ చతుఃపంచముఖం తథా । షణ్ముఖోఽధోము
ఖం చైవ శకటం యమపాశం చక్రథితం సమ్ముఖోన్ముఖమ్ ॥
ప్రలంబం సమ్ముఖం చైవ మత్స్యః కూర్మో వరాహకమ్। సింహా
క్రాంతం మహాక్రాంత మున్ముఖం పల్లవం తథా॥ చతుర్వింశతి
ముద్రాస్తు గాయత్ర్యాం సుప్రతిష్ఠితాః। ఇతి ముద్రానజానాతి
గాయత్రీ నిష్ఫలా భవేత్ ॥ ధ్యానమ్ ॥ యో దేవ .... స్మహే ॥

ఈ క్రింది ముద్రలు ఎనిమిది గురువువద్ద నేర్చుకొనవలసినవి.

శ్లో॥ సురభి జ్ఞాన, చక్రే, చ, యోనిః, కూర్మోథపంకజం.
లింగ, నిర్మాణ ముద్రేచ అష్ట ముద్రాః ప్రకీర్తితాః॥

[1] సురభిముద్ర

[4] యోనిముద్ర



[2] జ్ఞానముద్ర

3



[8] చక్రముద్ర



[5] కూర్మముద్ర

6



[6] పంకజముద్ర

2)

7



8



[ ] లింగముద్ర

[8] నిర్వాణముద్ర

ముద్రాలక్షణమ్ - ముద్రారూప భావవివరణము

శ్లో॥ ముఖం సంనతౌ హస్తౌ ష్రత్తాసౌ కుంచి తాంగుళీ।
సంపుటం పద్మకోశాఖౌ కరౌ మన్యోన్య సంహతౌ ॥

1. సుముఖం : వంచబడిన వ్రేళ్ళు కలిగి, స్వముఖాభి ముఖము కలిసి రెండు హస్తతలము లుంచిన సుముఖమగును.

“నచజీవాఽత్మనోభిన్నా గాయత్రీ బ్రహ్మరూపిణీ”

ఈ మంత్రాధి దేవతయగు ఆత్మరూపంబైన గాయత్రి యొక్క ఈ మన్త్రపురశ్చరణ గావింపనున్న నీలింగశరీరుండగు నన్ను ఈ సుముఖ ముద్రాసంజ్ఞగల అధ్యాత్మవిద్యాపిపాస ఆసక్త చిత్తరూపంబగు సుముఖుని చేయుము.

2. సంపుటం : ఆహ స్తతలములు రెండును నొకదానితో
ొకటి కలిసి తామర మొగ్గవలెనున్నచో సంపుట మగును.

నీలింగశరీరుండనగు నన్ను ఈసంపుటము దాసంజ్ఞయగు
్ఞానకారణమే యీ రూపంబగు సంపుట (భరణి) నందుంచిరి.

ో॥ వితతం సంహతౌ హస్తౌ వృత్తౌనాఽనాయతాంగులీ॥
విస్తీర్ణం సంహతౌ పాణీ మిధో ముక్తాంగుళీద్వయోః ॥

3. వితతం : నిడుపైన వ్రేళ్ళుగలిగి యా హస్తములు
ండును ఒకదాని కొకటియెదురుగ నుండి స్వీయ ముఖాభి
ుఖము లయినచో వితతమగును.

భయానకంబగు సంసారము నందుండి (తెరచుము)
ాలువరింపుము.

4. విస్తీర్ణం : (విస్తృతం) ఒక దానితో నొకటి
గుల కుండ వ్రేళ్ళనుంచి ఆరెండు హస్తములు కలిపినట్లుంచిన
ిస్తీర్ణమగును.

నీయొక్క మన్త్రి పురశ్చరణ గావించుచున్నందున
న్ను ఈ విస్తృత ముద్రసంజ్ఞగా విడివడిన దశాంగుళి విధి
ొనున్నట్టి అవిద్యోపాధులగు క్లేశపంచకము శబ్దాదిపంచకముల
ుండి విడివడ చేయుము.

ో॥ సంముఖం సక్తయోః పాణ్యోః కనిష్ఠాద్వయ యోగతః
శేషాంగులీనాం వైకల్యే ద్విముఖత్రిముఖాదయః ॥

5. ద్విముఖం : ఒకదాని కొకటి యెదురుగా నుంచిన హస్తములతో రెండు చిటికెన వ్రేళ్ళను కలిపి మిగిలిన వానిని దూరముగ నుంచిన ద్విముఖమగును.

పరమాత్మ, ప్రత్యగాత్మల అభేదైక భావన జ్ఞేయ మొనర్చును.

6. త్రిముఖం : అట్లే అనామికాద్వయమును కలిపి మిగిలినవాని నన్నింటిని దూరముగ నుంచిన త్రిముఖమగును.

ఈ త్రిముఖ ముద్ర సంజ్ఞకంబగునట్టి అధికారులగు బ్రాహ్మణులకై చెప్పబడియున్నవగు భక్తి-జ్ఞానయోగముల పురి గొల్పును.

శ్లో॥ శేషాంగుళీనాం సంయోగా త్పూర్వసంయోగ నాశనమ్।
తిర్య క్సంయుజ్య మానాగ్రౌసంయుక్తాంగుళిమండలౌ ॥

7. చతుర్ముఖం : అట్లే మధ్యమాంగుళిద్వయమును కలిపి మిగిలినవానిని దూరముగనుంచిన చతుర్ముఖమగును.

ఈ లింగశరీరుండనగు నేను నీయొక్క మన్త్రపురశ్చరణ గావించుచున్నందున నాకు చతుర్ముఖముద్ర సంజ్ఞకంబగును.

8. పంచముఖం : అట్లే తర్జనీద్వయమును కలిపి మిగిలిన వానిని దూరముగనుంచిన పంచముఖమగును.

ఈ లింగశరీరుండనగు నేను నీయొక్క మన్త్రపురశ్చరణ గావించుచున్నందున నన్ను ఈ పంచముఖ ముద్ర సంజ్ఞకంబగు.

శ్లో॥ హస్తౌ షణ్ముఖమిత్యుక్తా ముద్రా ముద్రా విశారదైః।
ఆకుంచి తాగ్రౌ సంయుక్తౌ న్యుబ్జౌహస్తావధో ముఖైః ॥

9. షణ్ముఖం : అష్టముగా కలిపిన కొనలుగలవై అంగుళీ మండలములు కలిసి యా రెండు హస్తములనుంచి షణ్ముఖ మగును.

మునులనుగూడా మోహింపజేయునవైన హర్షణము రోచనము, మోహనము, శోషణము, మారణము అను పంచకబద్ధుని చేయకుము.

10. అధోముఖం : వంచబడిన కొనలుగలిగి యొకదానితో నొకటి కలియుచు రెండు హస్తములను అధోముఖముగ నట్లుంచిన అధోముఖమగును.

దేహమే ఆత్మయనెడి అధోభావము

శ్లో॥ ఉత్తానౌ తాదృశౌ దేవ వ్యాపకం కుంచితౌ కరౌ।
అధోముఖౌ బద్ధముష్టీ ముక్తాఽగ్రాంగుష్ఠకౌ కశౌ॥

11. వ్యాపకాంజలికము : పై విధముగ నుంచబడిన ఆ హస్తములు రెండును ఊర్ధ్వముఖములయినచో వ్యాపకాంజలికమగును.

బుద్ధియను అంజలియందు అద్వైతామృత రసమును నింపుము.

శ్లో॥ శకటం నామ కథితం యమపాశ మతః పరమ్
బద్ధ ముష్టికయోః పాణ్యో రుత్తానా వామతర్జనీ॥

12. శకటం : ఆ రెండు హస్తములు పిడికిలికలవై అధోముఖములై బొటనవ్రేళ్ళు మాత్రము కొంచెము దీర్ఘమగునట్లుంచిన శకటమను ముద్రయగును.

ఈస్థూల శరీర శకటమునందు సారధివై ఈశకటమును అద్వైతవీధిని నడుపుము.

13. యమపాశం: పిడికిలి పట్టిన రెండుహస్తములందు ఎడమ తర్జనిని వంచియుంచి, వంచిన కుడి తర్జనితోను హస్తం లందు ఎడమ తర్జనిని వంచియుంచి, వంచిన కుడి తర్జనితో పట్టిన యమపాశమగును.

అవిద్యోపాధియగు మనస్సనే యమపాశమును, లక్ష్యమై నట్టి స్వాత్మయగు పరబ్రహ్మమునందే దిటముగా నుండును.

శ్లో॥ కుంచితాగ్రా న్యయా యుక్తాఽతర్జన్యా నృజువక్త్రియా
ఉత్తాన సంధి సంలీల బద్ధాంగుళి ద్వయా కరౌ॥

14. గ్రధితం: రెండు హస్తముల అంగుళిదళములు పరస్పరము సంధులందు కలిపి ఉత్తానములై బద్ధములు కావలెను. రెండు బొటన వేళ్ళు దీర్ఘములై కలియక ఉండవలెను.

అజ్ఞానమను మొసలిచే మ్రింగబడి నశించిన ఆత్మజ్ఞానియై బుద్ధియొక్క బహువిధావస్థకులోనై స్రక్చందనాది విషయములనే విషప్రయోగములందు ముంచుచు తేల్చుచు సంసారబద్ధ రూపమున (గ్రధిత) బెనంగొనియున్నది.

శ్లో॥ సంముఖాషటితౌ దీర్ఘంగుష్ఠౌ గ్రధిత ముచ్యతే।
ఊర్ధ్వాంగుళి ర్వ్యామహస్తాదశాదక్షిణేన తు॥

15. ఉన్ముఖోన్ముఖం: ఎడమహస్తము వ్రేళ్ళు ఊర్ధ్వ ములై కొంచెము వంచబడి యుంచవలెను. కుడిహస్తమున కూడ అట్లే వంచబడిన వ్రేళ్ళు కలిగి వామహస్తముపై అధో ముఖముగ నుండవలెను.

బింబ, ప్రతిబింబములవలె సుషుమ్న యందున్న ప్రత్యగాత్మయైన నీవు పరమాత్మభేద దర్శన రూపంబగు నున్మఖో న్మఖుండవై బరగును.

శ్లో॥ అధోముఖేన సంయుక్తః - సంముఖాన్మఖ ఉచ్యతే॥
ఉత్తానోత్తాన కోటీచ - ప్రలమ్బః కథితః కరౌ ॥

16. ప్రలమ్బం : సంసారో సాధులగు సర్వద్వంద్వముల నుండి విలంబ బొనర్చి మోక్షాపేక్షుకునిగా నొనర్చి పరబ్రహ్మ లక్ష్యమందు విడువుము.

శ్లో॥ ముష్టి చాన్యోన్యస్య సంయుక్తావుత్తానా ముష్టికోభవేత్ ।
మీనస్తు సంముఖీభూతౌ ముక్తానా కనిష్టికౌ ॥

17. ముష్టికం : రెండుహస్తముల పిడికిళ్లు నొకదానితో నొకటి కలియునట్లు ఊర్ధ్వముఖములై యుండిన ముష్టిక మగును.

సంసార, సుఖదుఃఖ విషయ సమస్త క్షేత్రమమతాది సమస్త బద్ధ సంకల్ప వృత్తియ రూపంబగు ముష్టియందు నిత్యా-నిత్య వస్తు వివేకతయందున్న భద్రపరుచును.

శ్లో॥ ఊర్ధ్వ సంయుక్త వక్త్రౌతు శేషాంగుళి దశౌ కరౌ ।
అధోముఖ కరోవామ హస్తామద్భుసా దక్షిణేన తు ॥

18. మీనం (మత్స్య) రెండు హస్తములు మున్ముఖ్య ములై అనామికా కనిష్ఠకలు కలిసి యుండవలయును. వ్రేళ్లు వంచిన కొనలు గలిగి యొకదానితో నొకటి కలిసి యుండవలెను.

నదియందు మత్స్యము (మీనము) అటునుండి ఇటకు, ఇటనుండి అటకు సర్వదా సంచరించు విధముగా జీవాత్మయను మత్స్యము ఈ సంసారాంబోనిధియందు ఐహికాముష్మిక విషయములకు అటునిటు నిలకడ లేకుండగా చలించుచున్నది.

శ్లో॥ సృష్టిదేశే సమాకాన్తః కుర్మోనామ్నాభిధీయతే ।
ఊర్ధ్వ మధ్యం వామభుజః కక్షయా మాశ్రయేత్కరమ్ ॥

19. కూర్మం : ఎడమ హస్తముతో అధోముఖమై యుండవలెను, అట్లే కుడిహస్తముకూడ యెడమదానిపై నుండవలెను.

సర్వేంద్రియముల మరలించుటకుగాను (కూర్మము అవయవములలో పల్కి సుఖముగా ముడుచుకొను విధముగా కూర్మవృత్తిని గల్గింపుము.

శ్లో॥ వరాహో నామ ముద్రేయం కథితా మునిసత్తమైః ।
కంఠాశ్రితా కరౌ కర్ణ - సంశ్రితా పాయుతాంగుళీ ॥

20. వరాహకం : ఎడమ భుజముయొక్క మధ్యగము మీది కుండవలెను. రెండు హస్తములు కుడిచంకను తాకుచుండవలెను.

నా హృదయారణ్యమున మదమాత్సర్య మోహాదులడవి వరాహము లనేకములు తిరుగుచున్నవి, వాటిని వేటాడి చంపుము.

శ్లో॥ సింహాక్రాన్తసంనామ ముద్రా కాన్తమిత్యపింధ్యతే ।
కించిదాకుంచి తాగ్రౌచ హస్తౌకృత్వా తథా భవేత్ ॥

21. సింహాక్రాంతం : వ్రేళ్ళను యథాతథమునే యుంచి రెండు హస్తములను రెండు చెవులకు తగులుచున్నట్లు చేర్చిన సింహాక్రాన్త మగును.

మనస్సను సింహము తిరుగుచున్నయది అట్టితరి మోక్షాపేక్షుండనగు నేను నా వనసీమలకు బోకుండ నుండవలె గాన బోకుండ నటుల చేయును.

22. మహాక్రాన్తం : పై రీతిని చేతులను వ్రేళ్ళ కొనలను మాత్రము కొంచెము వంచిన మహాక్రాంతమగును.

కర్మవాసనలను అనేకంబులగు సమిధలచే మంటలురేగి దహింపబడుచుంటిని.

శ్లో॥ ఊర్ధ్వం కించి దతౌ పాణి ముద్గరో వామ తర్జనీ ।
గ్రస్తాదక్షిణహస్తేనముద్రాః ప్రోక్తా మనీషిభిః ॥

23. ముద్గరం :- హస్తముల రెండింటిని కొంచెము మీదుగా నెత్తియుంచి, యెడమచేతి చూపుడువ్రేలును కుడిచేతితో పట్టియుంచిన ముద్గరమగును.

సంసార బంధవిముక్తి కొరకగుచున్న ధృఢతర వివేక వైరాగ్యంబను ముద్గర వృత్తిని నిల్పుము.

శ్లో॥ అధోముఖః స్థితో మూర్ధ్ని వల్లభో దక్షిణః కరః ।
ముద్రాణాం లక్షణం ప్రోక్తం వసిష్ఠాద్యైర్మునీశ్వరై ॥

24. పల్లవం : ఈ ముద్రను పదిమందిలో ప్రదర్శింపరాదు. ఇట్లు ప్రదర్శించిన దేవతలు వానిని చూడరు. అతడు గావించిన కృత్యమంతయు నిష్ఫలమగును.

జపపం

ఓం భూర్భువస్సువః ఓమ్ తత్సవితుర్ వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్, (౧౦-సా)
తక్కువలేక జపము చేయవలయును (ముద్రలు) -సురభిర్ జ్ఞానచక్రేచ యోనిః కూర్మోఽథ పంకజమ్। లింగం నిర్యాణ ముద్రా చేత్యష్టముద్రాః ప్రకీర్తితా॥

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.

(పునః కరన్యాసం అంగన్యాసం చేసి) దిగ్విమోకః (అని చెప్పవలయును.)

దిగ్దేవతా నమస్కారము

ఓం నమః ప్రాచ్యైదిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతి వసంత్యేతాభ్యశ్చ నమః (పూర్వదిక్కును చూపవలయును) నమో

దక్షిణాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతి.
వసంత్యేతాభ్యశ్చ నమః (దక్షిణదిక్కును చూపవలయును.)

నమః ప్రతీచ్యైదిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతివసంత్యే తాభ్యశ్చ నమః (పశ్చిమదిక్కును చూపవలయును)

నమః ఉదీచ్యై దిశే యాశ్చ దేవతా ఏతస్యాం ప్రతి వసంత్యేతాభ్యశ్చ నమః (ఉత్తరదిక్కును చూపవలయును)
నమః ఊర్ధ్వాయై దిశేయాశ్చ దేవతా ఏతస్యాం ప్రతి వసంత్యే తాభ్యశ్చ నమః (అంతరిక్షమును చూపవలయును)

నమోఽధరాయై దిశేయాశ్చ దేవతా ఏతస్యాం ప్రతి వసంత్యేతాభ్యశ్చ నమః (భూమిని చూపవలయును)

సమోవాంతరాయై దిశే యాశ్చ దేవతా ఏతస్యాంప్రతి వసంత్యేతాభ్యశ్చ నమః (క్రి-ద చేతులుతిప్పి చూపవలయును,)

అభివందనము

నమో గంగాయమున యోర్మధ్యే యే వసన్తి తేమే ప్రసన్నాత్మాన శ్చిరంజీవితం వర్ధయన్తి నమో గంగాయమున యోర్మునిభ్యశ్చనమః, సంద్యాయైనమః, సావిత్ర్యైనమః, గాయత్ర్యైనమః సరస్వత్యై నమః, సర్వాభ్యో దేవతాభ్యో నమః, దేవేభ్యోనమః ఋషిభ్యోనమః మునిభ్యోనమః గురుభ్యో నమః పితృభ్యోనమః, మాతృభ్యోనమః కామోకార్షీ న్మన్యుర కార్షీన్నమో నమః, పృథివ్యాప స్తేజో వాయురాకాశాత్, ఓం నమోభగవతే వాసుదేవాయ, యాగ్ంసదా సర్వభూతాని చరాణి స్థావరాణిచ సాయం ప్రాతర్న మస్యన్తి సా మా సంద్యాభిరక్షతు, (అని చేతులు జోడించి ప్రార్థన చేయవలయును.)

చతుస్సాగరపర్యన్తం గోబ్రాహ్మణేభ్యః శుభంభవతు, శర్మ వర్మగుప్త .... గోత్రః యజుశ్శాఖాధ్యాయీ అంహంభో అభివాచయే, అని రెండు చేతులు చెవులదగ్గర వుంచుకొని చెప్ప వలయును.)

కేశవ నామాలతో ఆచమనముచేసి ముగించవలెను.

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాఽఽత్మ నావా ప్రకృతే స్స్వభావాత్। కరోమియద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి ॥ (చేతిలో నీళ్ళు పట్టుకొని

ఈ మంత్రము చెప్పి నీళ్ళు విడువవలయును) ఏతత్ఫలం శ్రీమన్నారాయణార్పణమస్తు శ్రీపరమేశ్వరార్పణమస్తు ఓమ్ తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

ఆచమ్య

యస్యస్మృత్యాచ నమోక్త్యా తవ స్సంధ్యాక్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందేతమచ్యుతం ।
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన । యత్కృతం తు మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనేన ప్రాతః (మాధ్యాహ్నిక) సాయం సంధ్యావందననేన భగవాన్ సర్వాత్మకః తత్సర్వం శ్రీవాసుదేవః ప్రీణాతు.

మధ్యే మంత్ర తంత్ర స్వర వర్ణ లోప దోష ప్రాయశ్చిత్తార్థం విష్ణోర్నామత్రయ మంత్రజపం కరిష్యే ॥

కేశవాయనమః నారాయణాయనమః మాధవాయనమః కేశవనారాయణ మాధవకేశవనారాయణ మాధవేభ్యోనమః ॥

ఓం తత్స ద్బ్రహ్మార్పణమస్తు

సంధ్యాకాల వివరణ

గౌతమ :

శ్లో॥ ఉత్తమా తారకోపేతా । మధ్యమా లుప్తతారకా ।
అధమా సూర్యసహితా । ప్రాతఃసన్ధ్యా త్రిధామాతా ॥

ప్రాతఃసంధ్య నక్షత్రములుండగా ప్రారంభించుట ఉత్తమము. నక్షత్రము కనబడక, సూర్యోదయము కాకపూర్వము చేయుట మధ్యమము. సూర్యోదయమైన పిదప చేయుట అధ

మము. అట్లే సాయంసంధ్యావందనము సూర్యుడుండగా (అర్ధాస్తమయమున) ప్రారంభించుట ఉత్తమము. సూర్యాస్తమయమై నక్షత్రము ఉదయించక పూర్వము చేయుట మధ్యమము. నక్షత్రోదయమైన పిదప చేయుట అధమము. సూర్యోదయాది షడ్ఘటికా పర్యంతము సంగవకాలము. అది దాటగానే మధ్యాహ్నిక సంధ్య నుపాసించు టుత్తమము. 15 ఘడియలలోపున చేయుట మధ్యమము, అపరాహ్ణమున చేయుట అధమము. సకాలమున చేసిన సంధ్యోపాసన స్వర్గమోక్షప్రదాయిని అగును, అకాలమునందు చేసినది నిష్ఫలమగును అని చెప్పబడినది (గౌతమ సంహిత)

ఆహా ! ఇట్టి మహిమాన్వితమును, దైవసాక్షాత్కారమును కలిగించు బ్రహ్మతేజోపాసనగూర్చి అధికముగా చెప్పనేల ? ఈ సంధ్యోపాసకులకీ యొక్క దానివలననే ముక్తికలుగుట కెట్టి లోపమునులేదు. ఇది సర్వరోగ నివారిణికూడా. ఆ ప్రత్యక్ష ఫలమునుకూడా పొందవచ్చును, ఇంకను అనంత ఫలముల పొందవచ్చును. సంధ్యోపాసనను నిత్యము సకాలములందు ముమ్మారు తప్పకచేసి లాభ క్షేమము లందుదని కోరుచున్నాను, ఇంక మీరేమియు చేయనక్కరలేదు.

ముత్తెములవలె వర్ణముగల మహేశ్వరుడును, పగడ వర్ణముగల గణనాథుడును, హేమమువలెనుండు నంబికయు, నీల వర్ణ ఛాయగల శ్రీమహావిష్ణువును, తెల్లనికాంతిగల సూర్యుడును పంచాయతన దేవతాపూజయను కర్మసిద్ధి సంధ్యావందనము వలన గలుగుచున్నది.

యజ్ఞోపవీత ధారణ ప్రకరణము

(కేశవనామాలు ప్రాణాయామము సంకల్పముచేసి)
శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన యోగ్యతాసిద్ధ్యర్థం నూతన యజ్ఞోపవీతధారణం కరిష్యే, (అని చెప్పవలయును.)

యజ్ఞోపవీత ధారణ మంత్రము

యజ్ఞోపవీతం పరమంపవిత్రం। ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్। ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచశుభ్రం। యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥ అని చెప్పి యజ్ఞోపవీతం వేసికొనవలయును.

యజ్ఞోపవీత విసర్జన మంత్రము

పవిత్రవంతం యది జీర్ణవంతం వేదాంతనిత్యం పరబ్రహ్మ సత్యమ్। అయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం. (యజ్ఞోపవీతమును విసర్జన చేయవలయును.)

విసర్జించిన జందెమును పవిత్ర నదిలోనో, దేవస్థానములోనో. రావి మొదలగు పవిత్ర వృక్షములమీదికో విడువవలెను.

ఉపవీతముయొక్క ఆవశ్యకత

ఉపవీతీభవేన్నిత్యం విధిరేషస్సనాతనః (వసిష్ఠస్మృతి) ఎల్లప్పుడు యజ్ఞోపవీతము ధరింపవలెను. ఇది సనాతధర్మము. ఆర్యులది యాదర్శమయమైన జీవనము. ఆదర్శరహితులు ఆహారపానీయములతో నిద్రాదికములతో జీవితమును వ్యర్థ

ముగా గడపి మరణింతురు. ఇట్టివారి జీవితము పశుతుల్యము భారతీయ ధర్మ మిట్టి జీవన మేవగించుకొనును. ప్రతివ్యక్తియు ఆదర్శమయమగు జీవనము గడపుటయే సనాతనధర్మ ప్రబోధ లక్ష్యము. ఆదర్శమయ జీవితమున ప్రవేశించుటకే యజ్ఞోప వీతము ధరింపజేయబడుచున్నది.

శ్లో॥ సూచనాద్బ్రహ్మతత్త్వస్య। వేదతత్త్వసంసూచనాత్
తత్సూత్రముపవీతత్త్వాత్। బ్రహ్మసూత్రమితిస్మృతమ్.

బ్రహ్మ తత్త్వమును వేద తత్త్వమును సూచించుటచే యజ్ఞోపవీతమునకు బ్రహ్మసూత్ర మనియు పేరు వచ్చినది. అనగా వేదాధ్యయనమునకు బ్రహ్మసాధనకు ప్రతిజ్ఞా చిహ్నమే జన్నిదము.

శ్లో॥ యజ్ఞాఖ్యః పరమాత్మాయ। ఉచ్యతేమైశ్చహోతృభిః
ఉపవీతం యతోస్యేదం। తస్మాద్యజ్ఞోపవీతనం॥ 3
(పారిజాత స్మృతిసారము)

యజ్ఞరూపియైన పరమాత్మ కొరకు ప్రతిజ్ఞా సూత్రముగా ధరింపబడునదియే యజ్ఞోపవీతము.

యజ్ఞోపవీతము భగవత్ప్రాప్తికై జీవితార్పణమునకు ప్రతిజ్ఞాసూచకము. భగవత్ప్రాప్తికై తగిన శుభకర్మలు ధర్మములు ఆచరించుట యజ్ఞోపవీతధారికి అవశ్యము కర్తవ్యము. నీచ స్వార్థమునకు దూరముగానుండి మానవసేవయే మాధవ సేవగా భావించి విశ్వమానవ కళ్యాణమునకు పాటుపడుచు ఆత్మోద్ధరణమునకు కృషిచేయుటయే యజ్ఞోపవీతము ధరించు వారి పరమలక్ష్యము,

యజ్ఞోపవీత ధారణమువలన లాభములు

ఉపవీతినే పుష్టానాంపతయేనమః (యజుర్వేదము) అనగా ఉపవీతధారియైన పుష్టిశాలులలో అగ్రేసరుడైన వానికి నమస్కారములు అని భావము. ఉపవీతధారులు పుష్టిగలవారు. నమస్కరింపదగువారు కాగలరని దీనివలన ద్యోతకమగుచున్నది.

ప్రాణానాం గ్రంథి రసిమావిత్రసో స్తక ఇదంతే పరిదదామ్యహాంక" యజ్ఞోపవీతమ ! ప్రాణులకు గ్రంథివి. నీవు దుఃఖము నశింపచేయుదానివై ఈ శరీరమున ప్రతిష్ఠింపబడితివి. నేను నిన్ను ధరించుచున్నాను.

పై భావమునే క్రింది నారాయణోపనిషత్తుకూడ సూచించుచున్నది. ప్రాణానాం గ్రంథిరసరుద్రోమావి శాన్తకః తేనాన్నేనాప్యాయస్వ పైన వ్రాసిన బ్రాహ్మణ భావమునే ఈ మంత్రము కూడ బోధించుచున్నది.

పై రెండు వచనములవలన యజ్ఞోపవీతము ప్రాణగ్రంథియనియు అనగా దీర్ఘాయువొసంగునదనియు దుఃఖనాశకమనియు ద్యోతకమగును. యేనేంద్రాయ బృహస్పతిర్వ్యాసః పర్యదధా దమృతంతే నత్వాపరిదధామ్యాయుషే దీర్ఘాయుత్వాయ వర్చసే (పారిజాత గృహ్యసూత్రము) బృహస్పతి ఇంద్రునిచే యజ్ఞోపవీతము ధరించునట్లు నేనుకూడ ఆయువు బలము అభివృద్ధి పొందుటకై యజ్ఞోపవీతము ధరింతును.

పై వచనములవలన యజ్ఞోపవీతముయొక్క గొప్పదనము వెల్లడియగుచున్నది. దీర్ఘాయువు, స్వస్థత, తేజస్సు, బలము, వృద్ధి, ప్రతిష్ఠ యజ్ఞోపవీత ధారణమువలన లభించును. సంసారము నందలి సర్వసుఖములు యజ్ఞోపవీతమునందు నిహితమై యున్నవి.

మహాభారతమునందు యజ్ఞోపవీతీదేవానాం అను పదము వచ్చును. అందు యజ్ఞోపవీతధారులైన దేవతల వర్ణనము కలదు. దానివలన దేవత్వ చిహ్నములలో యజ్ఞోపవీత ధారణ యొకటి యని స్పష్టమగుచున్నది. యజ్ఞోపవీతమునకు దేవత్వమునకు ఘనిష్ఠ సంబంధము కలదు.

కేవలము భౌతికసంపదలనేకాక దేవత్వమునుగూడ ఒసంగు శక్తి జందెమున కున్నది. ఉపవీతధారి తనకు విధింపబడిన విధుల నాచరించిన దేవత్వము సిద్ధించును. దేవతలు స్వర్గమున పొందు సౌఖ్యములు జందెము దాల్చువారు పొందగలరు.

ACC NO. 76446

ఇంత మహత్తరశక్తి దారపు పోగులతో నిర్మితమైన జందెమున కెట్లు కలిగినదో తెలిసికొందము. మానవుడు బాహ్యాభ్యంతరములందు పరిశుద్ధుడై ఇహపరసుఖములు పొందునట్లు చేయగల విశేష మెట్లు వచ్చినది? ఈ ప్రశ్న మనకు వేద మిట్లు సమాధాన మిచ్చుచున్నది.

294.531
SRI

శ్లో॥ దేవా ఏతస్యామవద న్తపూర్వే। స ప్తఋషయ స్తపసేయే నిషేదుః

6200

భీమాజాయా బ్రాహ్మణస్యోపనీతా దుర్ధాందధాతి పరమే వ్యోమన్. 8

4)

సప్తఋషులు దేవతలు జన్నిదమునందు గొప్ప శక్తి కలదు. ఆ శక్తి మగుల పరిశుద్ధ చరిత్ర నొసంగునది. కర్మ పరాయణు లుగా తీర్చిదిద్దగలది. దీనిని దాల్చువారు పరమపదంబు నొందుదురు అని పలికిరి.

జంధెము దాల్చువారు తాము బ్రహ్మసూత్రము దాల్చితి మని భావింతురేకాని దారములు ధరించితిమని తలంపరు. తనకు జన్మతః సిద్ధించిన ఋషిఋణము, పితృఋణము. మాతృఋణము అను మూడు ఋణములు తీర్చుకొనుటకు యోగము యజ్ఞము తపస్సు సాధించుటకై యజ్ఞోపవీతధారి జీవితము గడపవలెను. జీవితము బ్రహ్మపరాయణము, ఆధ్యాత్మికము అగునట్లు మలచు కొనవలెను.

మనోవాక్కర్మములయందు ధర్మనిష్ఠగలవారే నిజమైన బ్రాహ్మణులు. అట్టి బ్రాహ్మణులకు గొప్ప మహిమ గలదు. ఆ మహత్తరశక్తి జంధెమువలననే సిద్ధించుచున్నది.

శ్లో॥ యజ్ఞోపవీత సంస్కారం । వినాయేహిద్విజాతయః
పాదోదకం సురాతుల్యం । కర్పటం తులసీదళం ॥
కాకవిష్ఠానమంతస్య । పిండదానం పితుర్మఖే
గోమాంసం భోజనం తస్య । జలం । శూకర రక్తవత్॥ 10
(నారద సంహిత)

యజ్ఞోపవీత సంస్కారములేని బ్రాహ్మణున కిచ్చిన పాదో దకము మద్యముతో సమానము. తులసీదళము ముఱికిగుడ్డవంటిది. అట్టి విప్రు డిచ్చిన పిండదానము కాకిరెట్టతో సమానము. వాని యింటి భోజనము గోమాంసతుల్యము. వాడిచ్చిన జలము పంది రక్తమువంటిది.

శ్లో॥ త్రిరస్యాప మాస న్తిసత్యాస్పార్హా దేవస్య
జని మాన్యగ్నేః ॥
అనంతే అంతః పరివీతఆగా చ్ఛుచిః శుక్రోఅర్హో
రోరుచానః ॥
(ఋగ్వేదము)

జందెమున మూడు పేటలు కలవు. వానివలన సత్యము, తేజస్సు, పవిత్రత వెల్లడియగును. మధ్యనున్న ముడి (బ్రహ్మ గ్రంథి) అనంత పరమాత్మను తెల్పును.

శ్లో॥ యజ్ఞోపవీతం కుర్వీత । సూత్రేణనవతా న్తకం
దేవా న్తత్ర ప్రవక్ష్యామి । అనుపూర్వేణయాః స్మృతాః
ఓంకారః ప్రథమేతంతౌ । ద్వితీయేగ్ని స్తథైవచ
తృతీయేనాగ దైవత్యం । చతుర్థే సోమదేవతా
పంచమే పితృదైవత్యం । షష్ఠెచైవ ప్రజాపతిః 13
స ప్తమే మారుతశ్చైవ । అష్టమే సూర్యఏవచ
సర్వేదేవా స్తునవమ । ఇత్యేతా స్తన్తు దేవతా ॥ 14
(సామవేదీయ ఛాందోగ్యసూత్రము)

యజ్ఞోపవీతము నందలి తొమ్మిది పోగులలోను 9 మంది దేవతలు నివసించునట్లు చెప్పబడిరి. 1 వ పోగున ఓంకారము (బ్రహ్మ) 2 వ పోగున అగ్ని (తేజము) 3 వ పోగున అనంతుడు (ధైర్యము) 4 వ పోగున చంద్రుడు (చల్లనికాంతి) 5వ పోగున పితృదేవతలు (స్నేహము) 6 వ పోగున ప్రజాపతి (ప్రజాపరిపాలన) 7వ పోగున వాయువు (స్వచ్ఛత) 8వ పోగున సూర్యుడు (ప్రతాపము) 9 వ పోగున సర్వదేవతలు (సమదృష్టి) నివసించుచుండును.

తొమ్మిదిమంది దేవతలను, తొమ్మిది గణములను ధరించుటయే నవతంతు నిర్మితమైన జందెము ముఖ్యాశయము. బ్రహ్మపరాయణత్వము, తేజస్సంపన్నత, ధైర్యము, నమ్రత, దయ, పరోపకారము, స్వచ్ఛత, శక్తి, సమదృష్టి యనునవి పైన పేర్కొన్న తొమ్మిదిమంది దేవతల గుణములు. నవతంతు నిర్మితమైన జందెము దాల్చినవారా తొమ్మిది గుణములు పొందుటకై నిరంతరము సాధన చేయవలసియుండును.

శ్లో॥ ధృతిః క్షమాదయా ౽స్తేయం। శౌచమింద్రియనిగ్రహః
ధీర్విద్యా సత్యమ క్రోధో। దశకం ధర్మలక్షణం॥ 15

అను శ్లోకమున చెప్పబడిన 10 లో దమము ఇంద్రియ నిగ్రహము అనునవి ఇంచుమించు ఒకటే (స్వల్ప భేదము మాత్రమే కలదు.) అందుచేతనే కొందరు శాస్త్రకారులు వీనిని 9 యనియే పేర్కొనిరి 1) ధైర్యము 2) ఓర్పు 3) దయ 4) ఆస్తేయము (దొంగిలింపకుండుట) 5) శౌచము 6) ఇంద్రియ నిగ్రహము 7) బుద్ధి 8) విద్య 9) సత్యము అను 9 యును నవతంతు యజ్ఞోపవీతము దాల్చు వారు అలవరచుకొని యితరులకు ఆదర్శప్రాయులు కావలెను.

శ్లో॥ బ్రహ్మణోత్పాదితం సూత్రం। విష్ణునా త్రిగుణీకృతం
కృతోగ్రన్థిస్త్రినేత్రేణ। గాయత్ర్యాచాభిమంత్రితం 16
(సామవేదీయ ఛాందోగ్యసూత్రములు)

బ్రహ్మ 3 వేదములనుండి మూడు సూత్రములు గైకొని యొక సూత్రముగా చేసెను. విష్ణువు కర్మకాండ

ఉపాసనాకాండ జ్ఞానకాండలచే 3 రెట్లు చేసెను. శివుడు గాయత్రిచే నభిమంత్రించి బ్రహ్మ గ్రంధిచేసెను. ఈ ప్రకారము ఋగ్యజు స్సామవేదముల జ్ఞానకర్మోపాసనలు సృష్టి స్థితి లయములు యజ్ఞోపవీతమున గోచరించుచున్నావి. త్రిమూర్తుల త్రివిధ కర్మముల వలన నవతంతు యజ్ఞోపవీతము నిర్మింపబడెను.

శ్లో॥ చతుర్వేదీషుగాయత్రీ। చతుర్వింశతి కాక్షరీ
తస్మాచ్చతుర్గుణంకృత్వా। బ్రహ్మతస్తు ముదీరయేత్ 71

గాయత్రీ మంత్రమున 24 అక్షరములు కలవు. వేదములు 4 వేదసంఖ్యచే గాయత్రీ మంత్రాక్షర సంఖ్యను గుణింపగా $24 \times 4 = 96$ అగును. అదియే 96 బెత్తలలోని రహస్యము.

శ్లో॥ తిధి ర్వారంచ నక్షత్రం। తత్త్వవేద గుణాన్వితం
కాలత్రయం చ మాసాశ్చ। బ్రహ్మసూత్రం హిషడ్వీధం
(సామవేదీయ ఛాందోగ్య సూత్రము॥)

తిధులు 15, వారములు 7, నక్షత్రములు 27, తత్త్వములు 25, వేదములు 4, గుణములు 3, కాలములు 3, మాసములు 12 కలిపిన 96 అగును. పరమపురుషుని శరీరమున సూత్రాత్మకమైన ప్రాణముయొక్క 96 వస్తువుల రూపము మెడనుండి కటివరకు వ్రేలాడుచుండునది యజ్ఞోపవీతము. అట్టి భావము యజ్ఞోపవీతము దాల్చువారి మనస్సులకు కలుగవలెను.

4 వేదములలోను 1 లక్ష శ్రుతులున్నవి. వానిలో 80 వేలు కర్మకాండను, 16 వేలు ఉపాసనాకాండను మిగిలిన

4 వేలు జ్ఞానకాండను బోధించును. వీనిలో కర్మకాండ ఉపాసనా కాండలు బ్రహ్మచారులకు, గృహస్థుల కునుద్దేశింపబడగా జ్ఞాన కాండ సన్యాసుల కుద్దేశింపబడినది. కర్మకాండలో 80 వేల శ్రుతులు. ఉపాసనకాండలోని 16 వేల శ్రుతులు కలిపిన 96 వేలు అగును.

ఒక్కొక్క బెత్త వెయ్యి శ్రుతులకు ప్రాతినిధ్యము వహించును. 96 బెత్తలు 96 వేల శ్రుతులకు ప్రాతినిధ్యము వహించును. 96 బెత్తలతో జందెము నిర్మింపబడుటకు కారణము 96 వేల శ్రుతులను ప్రతిద్విజుడు ధరింపవలెననియే.

సాముద్రిక శాస్త్రము ఎవరి శరీరమువారి యంగుళులతో కొలిచిన 84 నుండి 108 అంగుళములుండును. అని చెప్పుచున్నది.

సగటున మానవుని కొలత 96 అంగుళములగా భావించి జందెమున 96 బెత్తలు నిర్ణయించిరనియు చెప్పుచున్నది. దేహ మును జీవితమును బ్రహ్మమయముగా చేసికొనుట చిహ్నముగా 96 బెత్తలు యజ్ఞోపవీతమున నిర్ణయించిరి.

మానవుని యాయుర్దాయము 101 సంవత్సరములు. పంచమ వర్షమున ఉపనయనముచేసి జందెము ధరింపజేసినప్పటినుండి మిగి లిన 96 సంవత్సరములు (కనీసము) విధి నిర్వహణ మొనర్చుచు లోక సంగ్రహము చేయవలెనని సూచించుటకూడ జందెమునందలి 96 బెత్తలని చెప్పుదురు.

శ్లో॥ మూత్రేతు దక్షిణేకర్ణే । పురీషే వామకర్ణకే ।
ఉపవీతం సదాధార్యం । మైథునేతూపవీతవత్ ॥

(అహ్నికాకారిక)

మూత్రవిసర్జన సమయమున కుడిచెవికి, మలవిసర్జన సమయమున ఎడమచెవికి జందెము చుట్టుకొనవలెను. మైథున సమయమున యథాప్రకారము జందెము నుంచుకొనవలెను.

మలమూత్రములు విసర్జించు సమయమున అపవిత్ర వాయువునకు, అపవిత్ర జలమునకు, అపవిత్ర పదార్థమునకు, అపవిత్రావయవములకు, జందెము తాకగలదను శంకతో (జందెము పవిత్రతను సదా రక్షింపవలెనను ఆశయముతో) మలమూత్రములు విసర్జించు సమయమున జందెమును చెవికిచేర్చు పద్ధతి యేర్పడినది. చెవికి వ్రేలాడదీసిన జందెముపైకి, నడుముపైకి చేరునుకాన అపవిత్రమగుట కవకాశముండదుకదా !

కర్ణ మూలమునందలి నాడులకు మూత్రాశయమలాశయములకు సంబంధము కలదని శరీరశాస్త్రము చెప్పుచున్నది. కుడిచెవి నాడులకు మూత్రాశయముతోను, ఎడమచెవి నాడులకు గుదముతోను సంబంధము కలదు. మూత్రము విడుచునప్పుడు జందెమును ఎడమచెవికి చుట్టుటచే చెవి నాడులపై వత్తిడి కలిగి మూత్రాశయ నాడులకు గూడా యొత్తిడి కలిగి మూత్రము జారీగా వెలువడును. దాని ఫలితముగ మధుమేహము మొదలగు మూత్రాశయ సంబంధమగు వ్యాధులు నివారింపబడును. మలవిసర్జన సమయమున జందెమును కుడిచెవికి చుట్టిన చెవినాడులకు, మలాశయనాడులకు వత్తిడి కలిగి జాడించి విరోచన మగుటయేకాక మూలశంక మొదలగు గుదసంబంధమైన వ్యాధులు రాకుండా జేయును.

శ్లో॥ క్షుత్రే నిష్ఠీవనేచైవ । దంతోచ్ఛిష్టే తథానృతే
పతితానాం చ సంభాషే । దక్షిణం శ్రవణం స్పృశేత్ ॥ 20

(పరాశరస్మృతి)

తుమ్మినప్పుడు, ఉమ్మివేసినప్పుడు, ఎంగిలి యే యవయవమునకైన కలిగినప్పుడు కుడిచెవిని స్పృశింపవలెను.

స్వల్పమైన అపవిత్ర కార్యములు మాలిన్యములు చెవిని తాకుటచే తొలగిపోవును. చెవిని తాకుట; లేక చెవి పట్టుకొనుట, చెవిని నొక్కిపెట్టుట, అనునవి చిన్న పొరపాట్లకు చిన్న ప్రాయశ్చిత్తములుగా పరిగణింపబడెను. ఉపాధ్యాయుడు విద్యార్థి చెవి పట్టుకొనుట వలన, మెల్లగా మెలిపెట్టుట వలన విద్యార్థిలో దేవత్వము, మనోబలము వికసించు నవకాశమున్నది. చెవిపై జందెమును చేర్చుటచే గలుగు ప్రయోజనము కూడ అటువంటిదే. ఈ యుద్దేశముతోగూడ మలమూత్ర విసర్జన సమయమున జందెమును చెవికి చేర్చవలెననిరి.

శ్లో॥ ఆదిత్యా వసవోరుద్రా । వాయురగ్నిశ్చ ధర్మరాట్
విప్రస్యదక్షిణేకర్ణే । నిత్యం తిష్ఠంతి దేవతాః ॥ 21

(సాంఖ్యాయుడు)

శ్లో॥ అగ్ని రాపశ్చ వేదాశ్చ । సోమస్సూర్యో నిల స్తథా
సర్వేదేవాస్తు విప్రస్య । కర్ణేతిష్ఠంతి దక్షిణే॥

(ఆచార మయూఖము)

శ్లో॥ ప్రభాసాదీనితీర్థాని । గంగాద్యాస్సరిత స్తథా
విప్రస్యదక్షిణేకర్ణే । వస న్తి మునిరబ్రవీత్ ॥ 23

(పరాశరుడు)

పై మూడు శ్లోకములు కుడిచెవి పవిత్రతను వివరించు చున్నవి. సాంఖ్యాయనముని మతము ననుసరించి విప్రుని కుడిచెవి యందు ఆదిత్యులు వసువులు రుద్రులు వాయువు అగ్ని నివసింపగా ఆచారమయూఖకారుని మతమున అగ్ని జలము వేదము సోముడు సూర్యుడు వాయువు సర్వదేవతలు నివసింతురు. పరాశరుడు ప్రభాసాది తీర్థములు గంగాది నదులు విప్రుని దక్షిణ కర్ణమున కలవని వచించెను.

శ్లో॥ సూతకే మృతకేక్షౌరే । చండాలస్పర్శనేతథా
యజ్ఞసూత్ర నవీనస్య । ధారణం ప్రవిధీయతే ॥ 24
రజస్వలా శవస్పర్శే । మ్లేచ్ఛాదీనాం తథైవచ ॥ 25
(నారాయణ సంగ్రహం)

శ్లో॥ మలమూత్రం త్యజేద్విప్రో । విస్మృత్యైవోపవీతధృక్
ఉపవీతం తదుత్సృజ్య । ధార్యమన్యం నవంతదా ॥ 26
(నారాయణీయము)

శ్లో॥ జీర్ణయజ్ఞోపవీతాని । శిరోమార్గణ సంత్యజేత్ ॥ 27

పురుడు, మైల, శవస్పర్శ, రజస్వలాస్పర్శ మొదలగునవి జరిగినప్పుడు, మలమూత్రవిసర్జన చేయునప్పుడు జందెమును చెవికి చేర్చుట మరచినను క్షౌరము చేయించుకొన్నను క్రొత్తజందెము దాల్చవలెను. జీర్ణయజ్ఞోపవీతము శిరమునుండియే తీసివేయవలెను.

శ్లో॥ బ్రహ్మచారిణా ఏకంస్యాత్ స్నాతస్యద్వే బహూనితా ॥సూ॥ 28

బ్రహ్మచారియొక్క జందెము స్నాతకుడు రెండు జందెములు దాల్పవలెను. వివాహమైన వ్యక్తి రెండు జందెములు దాల్చుటలోని యాశయము భార్య యజ్ఞోపవీతము, తత్సంబంధమైన విధినిర్వహణ భారము పురుషుడు ధరింపవలసివచ్చు

టయే ఋతుధర్మము. పిల్లల మలమూత్రములు తీయవలసి వచ్చుట, అపవిత్ర వస్తువులను శుభ్రము చేయవలసివచ్చుట అను కారణములచే స్త్రీలకు జంధెము నిషేధింపబడెను. ఈ కారణము చేతనే అర్ధాంగి ధర్మనిర్వహణభారము తన భుజములపై వేసికొన్న దానికి చిహ్నముగానే పతి రెండు జంధెములు దాల్చును.

శ్లో॥ యజ్ఞోపవీతే ద్వేధార్యే । శ్రౌతేస్మార్తేవ కర్మణి
తృతీయ ముత్తరాయార్థం । వస్త్రాభావేతదిష్యతే ॥ 29
(హేమాద్రి)

శ్రౌతస్మార్తకర్మల నిర్వహణ నిమిత్తము రెండు జంధెములు ఉత్తరీయముకొరకు మూడవ జంధెము దాల్పవలెను. వస్త్రాభావే చతుర్థంస్యాత్ పంచమం కామ్యం అను గౌతమ సంహిత ననుసరించి 4 జంధెములు 5 జంధెములుకూడ ధరింతురు.

శ్లో॥ పృష్ఠవంశేచనాభ్యాశ్చ । ధృతంయద్విన్దతేకటిం
తద్ధార్యముపవీతంస్యా । న్నాతిలంబనం నోచ్ఛ్రితం ॥ 30
(కాత్యాయన స్మృతి)

మెడనుండి వీపును నాభిని తాకుచు కటిభాగము వరకు వ్రేలాడు జంధెము ధరింపవలెను, ఇందుకు తక్కువగాగాని అధికముగాగాని యుండరాదు.

శ్లో॥ ఆయుర్హరత్య తిహ్రస్వం । అతిదీర్ఘం తపోహరం ॥ 31
(స్మృతి ప్రకాశము)

మిదుల హ్రస్వముగానున్న జంధెము ఆయువు హరించును. అధికముగా నున్నది తపస్సు హరించును.

పారాశర సంహితాభాష్యకారులగు మాధవాచార్యులవారు తమ టీకలో ఇట్లు రచించిరి.

శ్లో॥ ద్వివిధాస్త్రియో బ్రహ్మవాదిన్యః సద్యోవధశ్చ । తత్ర బ్రహ్మవాదినీనాం
ఉపనయనం. అగ్నిబన్ధన వేదాధ్యయనం
స్వగృహే భిక్షావృత్తిశ్చ, వధూనాం తూపస్థితే
వివాహేకథంచిదుపనయనంకృత్వా వివాహః కార్యః ॥ 82

బ్రహ్మవాదినులని, నవవధువులని స్త్రీలు రెండు రకములు. బ్రహ్మవాదినులు ఉపనయనము చేసుకొని వేదాధ్యయనము చేయు గృహమునందే భిక్షావృత్తి నవలంబింపవలెను. నవవధువులు పెండ్లి సమయమున ఉపనయనముచేసి యజ్ఞోపవీతధారణ చేయవలెను.

శ్లో॥ పురాకల్పేతు నారీణాం । మౌంజిబంధనమిష్యతే
అధ్యాపనం చ వేదాన్తం । సావిత్రీ వవచనం తథా ॥ 93
(యమ సంహిత)

పురాతన కాలమున స్త్రీలకు ఉపనయనము, వేదపఠనము, సావిత్రీజపము విధింపబడినవి.

యజుర్వేదీయ పారస్కర గృహ్య సూత్రములో స్త్రీయ ఉపవీతాశ్చ మొదలగు వచనములవలన ప్రాచీన కాలములో స్త్రీలలో ఉపనయనము చేయబడువారు. ఉపనయనము చేయబడని వారు అని రెండు తెగలుండెడివారని తెలియుచున్నది.

శ్లో॥ శూద్రాణా మదుష్టకర్మణాముపనయనం । ఇదంచరథ
కారస్యోపనయనం అదుష్టకర్మణాంశూద్రాణా ముపనయనం ॥

సత్కర్మ నిరతులగు శూద్రులకు రథకారులకు ఉపనయనము విధింపబడినది.

ద్విజత్వ చిహ్నములు కలిగి యజ్ఞోపవీతమునందు నిక్షిప్తమైన రహస్యము లెఱింగి తమ జీవితము సున్నత పథములలో

నడుపుకొనుటకు ఇచ్ఛగలవారు యజ్ఞోపవీతము ధరించు నర్హత గలవారనియు గుణకర్మలచే శూద్రలక్షణములు కలవారు యజ్ఞోపవీతము దాల్పరాదనియు మహర్షుల యాశయముగా తోచుచున్నది.

యజ్ఞోపవీతమునకు గాయత్రీ మంత్రమునకు సంబంధము

ఉపనయన సమయమున యజ్ఞోపవీతము ధరించి చేయు వేదాధ్యయనమునకు గాయత్రీ మంత్రముతోనే ప్రారంభోత్సవము చేయబడును. గాయత్రీ యజ్ఞోపవీతముల మేలుకలయికచే సిద్ధించునదియే ద్విజత్వము. ఉపవీతము సూత్ర (దారము)కాగా, గాయత్రి వ్యాఖ్యరూపమైనది. ఉపవీతమున మూడు పోగులున్నవి. గాయత్రి యందు 3 చరణములున్నవి. తత్సవితుర్వరేణ్యం 1 వ చరణము. భర్గో దేవస్యధీమహి 2 వ చరణము. ధియోయోనః ప్రచోదయాత్ 3 వ చరణము. ఉపవీతమున మూడు ప్రథమ గ్రంథులు, ఒక బ్రహ్మగ్రంధి కలవు. గాయత్రిలో భూః భువః సువః అని మూడు వ్యాహృతులు ఒక ప్రణవము కలవు.

(మరికొన్ని విశేషములు అనుబంధమున వివరింపబడెను.)

యజ్ఞోపవీత పూజామంత్రము

శ్లో॥ ప్రజాపతేర్యత్సహజం పవిత్రం కర్పాససూత్రోద్భవ
బ్రహ్మసూత్రం । బ్రహ్మత్వసిద్ధ్యైచయశః ప్రకాశం
వ్రతస్యసిద్ధిం కురు బ్రహ్మసూత్ర ॥

భావము :- హే బ్రహ్మసూత్ర ! నీవు ప్రజాపతిద్వారా సహజముగా పవిత్రమైన ప్రత్తిదారముతో నిర్మింపబడితివి. నీవు బ్రహ్మసూత్రముయొక్క సిద్ధిని, కీర్తిని, తేజస్సును, వ్రత సాఫల్యమును ప్రసాదింపుము.

యజ్ఞోపవీతధారణ మంత్రము

శ్లో॥ యజ్ఞోపవీత మసియజ్ఞస్సత్వా యజ్ఞోపవీతేనోపనహ్యామి

(పారస్కరుడు)

యజ్ఞముయొక్క ఉపవీతి (ప్రతిజ్ఞ లేక పవిత్రత) స్వరూపమైన యజ్ఞోపవీతము ధరించుచున్నాను.

శ్లో॥ యజ్ఞోపవీతస్యోత్పత్తిం । యోనజానాతి వై ద్విజః
సమూఢో భారవాహేచ । వృషభో నాస్తికో యథా
విఫలం సహతేభారం । యో నజానాతి లక్షణం
కర్మబాహ్యోద్విజో నూనం । అపూజ్యోలోకనిందితః ॥

యజ్ఞోపవీతోత్పత్తిని లక్షణమును ఎరుంగని ద్విజుడు బరువుమోయు నెద్దువలె మెడపై జందెమును వ్యర్థముగా మోయుచున్నాడు. అట్టి మూర్ఖుడు నాస్తికుడు. ద్విజకర్మలచే బహిష్కృతుడై లోకనింద్యుడగును. యజ్ఞోపవీతమునందు నిహితమైనభావము ఆశయము రహస్యము నెరుంగక పరంపరాగతాచారము ననుసరించి జందెము ధరించినంతమాత్రమున కలుగు పరమ ప్రయోజనము ఏమియులేదు. ఇందలి రహస్య మెరుంగక జందెము వేసికొనువాని ద్విజత్వము మిథ్య మాత్రమే.

గాయత్రీ గీత

ఓమ్. శ్లో॥ ఓమిత్యేవసునామ. ధ్యేయమనఘం విశ్వాత్మనో బ్రహ్మణః
సర్వేషాం వహితస్య నామసువసో రేత త్ప్రిధానంమతం
యం వే దాని గదంతీ న్యాయనిరతం శ్రీసచ్చిదానందకం
లోకేశం సమదర్శినం నియమినం చాకారహీనంప్రభుం॥ 1

భా॥ న్యాయకారియనియు. సచ్చిదానందమనియు, సర్వేశ్వరుడనియు, సమదర్శియనియు, ప్రభువనియు, నిరాకారమనియు వేదములచే వర్ణింపబడుచు ఆత్మరూపముతో విశ్వమంతట వ్యాపించి పరబ్రహ్మయొక్క నామములతో శ్రేష్ఠతమమై పాపరహితమై పవిత్రమై ధ్యానయోగమై యొప్పునది యోంకారము.

శ్లో॥ భూర్వైప్రాణ ఇతిబ్రువన్తిమునయో వేదాంతపారంగతాః
ప్రాణః సర్వవిచేతనేషు ప్రసృతః సామాన్యరూపేణ చ
ఏతే నైవవిసిద్ధ్యతేహి సకలం నూనం సమానం జగత్
ద్రష్టవ్యంసకలేషు జంతుషుజనై ర్నిత్యంహ్యాతశ్చాత్మవత్॥

భా॥ ప్రాణమునే భూః అని మునులు వచింతురు. ప్రాణమన్ని ప్రాణులలో సమానముగా వ్యాపించియున్నది. దీనివలన మానవులనేగాక అన్ని ప్రాణులను సమానముగా చూడవలెనని స్పష్టమగుచున్నది.

భువ:- శ్లో॥ భువర్నాశో లోకే సకల విపదాం వై నిగదితః
కృతం కార్యం కర్తవ్యమితి మనసా చాస్య కరణం
ఫలాహామర్త్యాయవిదధతినవై కర్మనిరతాః
లభన్తేనిత్యం తేజగతిహి ప్రసాదంసుమనసాం ॥ 3

భా॥ సర్వదుఃఖ వినాశనమును భువః వెల్లడించుచున్నది. కర్తవ్య నిర్వహాణ బుద్ధితోచేయు పనికే కర్మయని పేరు. ఫలాభి సంధితో కర్మను నిర్వర్తింపనివారు సదా ఆనందముగా నుందురు.

స్వః- శ్లో॥ సర్వేషో వై శబ్దో నిగదతి మనఃస్థైర్యకరణం
తథాసౌఖ్యం స్వాస్థ్యం హ్యుపదిశతి చిత్రస్య చలతః ।
నిమగ్నత్వం సత్యవ్రత సరసిఛాపక్షత ఉత
త్రిధా శాంతిం హ్యేభిర్భువి చలభతే సంయమ రతః

భా॥ స్వః అను శబ్దము మనస్థైర్యము సూచించును. చంచలమైన మనస్సును సుస్థిరముగాను స్వస్థముగాను ఉంచుకొనుమనియు, సత్యము నాశ్రయింపుమనియు ఉపదేశించును. ఉపదేశమును ఆచరణలో పెట్టుటవలన ఆత్మిక, బౌధిక, శారీరక శాంతులు లభించును.

తత్ - శ్లో॥ తతోవైనిష్పత్తిః సభువి మతిమాన్ పండితవరః
విజానన్ గుహ్యం జీవస్మరణయోర్వస్తు నిఖిలం
అనన్తే సంసారే విచరతి భయాసక్తి రహితః
తథానిర్మాణంవై నిజగతివిధీనాం ప్రకురుతే ॥

భా॥ తత్ అను పదము జీవస్మరణ రహస్య మెరింగినవాడే బుద్ధిమంతుడని తెల్పుచున్నది. అట్టి బుద్ధిమంతుడే భయవిరహితుడై తన ముక్తిమార్గము సుగమముగా చేసికొనగలడు.

సవితుః- శ్లో॥ సవితుస్తుపదం వితనోతిధ్రువం
మనుజో బలవాన్ సవితేవ భవేత్
విషయా అనుభూతి పరిస్థితాతయశ్చ
సదాత్మనఏవం గణేదతిసః ॥

భా॥ సవితుః అను పదము మనుష్యుడు సూర్యునివలె తేజోబలముతో గూడియుండవలెనని బోధించుచున్నది. విషయానుభూతులన్నియు తనవలననే కలుగుచున్నవని చెప్పుచున్నది.

వరేణ్యం - శ్లో॥ వరేణ్యం చైతద్వైప్రకటయతిశ్రేష్ఠత్వమనిశం
సదాపశ్యేచ్ఛ్రేష్ఠం మననపి శ్రేష్ఠస్య విదధేత్
తథాలోకేశ్రేష్ఠం సరలమనసాకర్మచభజేత్
తదేత్థ శ్రేష్ఠత్వం వ్రజతిమనుజః శోభితగుణైః॥

భా॥ ప్రతి మానవుడు నిరంతరము సన్మార్గమున పురోగమింపవలెనని ప్రబోధము చేయుచున్నది. ఉత్తమ దర్శనము ఉత్తమ విషయములు చింతించుట. ఉత్తమకార్యము లాచరించుట పరమ లక్ష్యములుగా నుండవలెనని వరేణ్యపద ప్రబోధము.

భర్గః - శ్లో॥ భర్గో వేతిపదంచవ్యా హరతివై లోకస్సులోకో
భవేత్
పాపే పాపవినాశనేత్వభిరతో దత్తావధానోవసేత్
దృష్ట్వాదుష్కృతిదుర్విపాక నిచయతేభ్యోజుగుప్సేద్ధిచ
తన్నాశాయ విధీయతాంచ సతతం సంఘర్ష మేభిస్సహ॥

భా॥ మానవులు పాపరహితులై యుండవలెననియు, పాపాత్ముల విషయమై జాగరూకతతో నుండవలెననియు, పాప ఫలితములను చూచి జ్ఞానమును తెచ్చుకొనవలెననియు భర్గ శబ్దము వెల్లడించుచున్నది.

దేవస్య - శ్లో॥ దేవస్యేతితువ్యాక రోత్యమరతాం మర్త్యోపి
సంప్రాప్యతే
దేవానామివ శుద్ధదృష్టి కణారత్ సేవోపచారాద్భువః
నిఃస్వార్థం పరమార్థ కరణాత్ దీనాయదానాత్తథా
బాహ్యాభ్యంతర మస్యదేవభువనంసంసృజ్యతేచైవహి ॥

భా॥ మరణముగల మానవుడు అమరుడు కాగలడని దేవ శబ్దము జెప్పుచున్నది, పరిశుద్ధదృష్టితో, ప్రాణులకు సేవచేయుటచే పరమార్థకర్మల నాచరించుటతో బలహీనులకు సహాయ మొనరించుటచే మానవుని కెల్లడ స్వర్గ సౌఖ్యములు లభించును.

6)

ధీమహిః॥ ధీమహి సర్వవిధం హృదయేశుని
శక్తిచయ వయమిత్యుపదిష్టా
నోమనుజోలభతే ముఖశాంతి
మనేనని నేతి వదంతిహి వేదాః

భా॥ ప్రజలందరు సర్వవిధములగు పవిత్రశక్తులు తమ హృదయములందు కలిగియుండవలెను. అట్టి పవిత్రత లేనివారు మనశ్శాంతి పొందజాలరని వేదములు చెప్పుచున్నవి. ధియః॥ ధియోవోనృధ్యాచ్ఛాగమగనిమ మంత్రాన్ సుమతిమాన్.

విజానీయా తత్త్వం విమలనవనీతం పరమివ
యతోస్మిన్లోకేపై సంశయగతీ విచారస్థలసతే
మతిఃశ్శేద్ధివాచ్ఛా ప్రకటయతి సత్యంసుమనసే॥

భా॥ తమ బుద్ధిచే వేదశాస్త్రములను మధించి బుద్ధిమంతులు తత్త్వామృతము గ్రహింపవలెను, పరిశుద్ధ బుద్ధిచేతనే సత్యము నెరుంగగలుగును.

యోనః యోనోవాస్తితుశక్తిసాధనచయోన్యూనాధికశ్చాథవా
భాగ॥ నూనమనాతస్యవిదధేమాత్మ ప్రసాదాయవై
తత్పశ్చాదవశిష్ట భాగమఖిలం త్యక్త్వాఫలాశాం హృది
తద్దినేష్వభిలాష వస్తువితరే మాంగీషు నిత్యవ్యయం॥

భా॥ మనకున్న శక్తులు సాధనములు మనకొఱకు కత్యల్పముగా వినియోగించుకొని మిగిలిన శక్తులు సాధనములు దుర్బలుల నిమిత్త మధికముగా వినియోగింపవలెను.

ప్రచోదయాత్ ॥ ప్రచోదయాత్ స్వంత్వితరాంశ్చ మానవాన్
నరః ప్రయాణాయచ సత్యవర్త్మని
కృతంహికర్మాఖిల మిత్థమంగినా
విపశ్చితోద్ధర్మ ఇతిప్రచక్షతే ॥

భా॥ మానవుడు తాను సత్యమార్గము ననుసరించుటయేగాక ఇతరులుకూడా అనుసరించునట్లు ప్రేరేపింపవలెను. అట్లు చేయుటయే ధర్మమని విద్వాంసులు వక్కాణింతురు.

— ౦ —



7



8



9



10



11



12

13

14



15



16



17



18





19



20



21



22



23



24

శ్రీ వేదమాత ప్రార్థన

ఓ పూజ్య గాయత్రీ! క్షమాపరిపూర్ణా! ప్రేమమయీ!
నీకు నమస్కృతులు! సాష్టాంగప్రణామములు!
నీవు సచ్చిదానంద స్వరూపిణివి, సర్వాంతర్యామినివి,
సర్వశక్తిమయివి, సర్వజ్ఞురాలవు,
సర్వజీవి హృదయాంతర్వాసివి,
కరుణార్ద్రహృదయము. సమదృష్టి, స్థిరమనస్సు,
భక్తి విశ్వాస, జ్ఞానములు మాకు ప్రసాదింపుము,
ఆకర్షణ లణగద్రొక్కి చిత్తవృత్తుల నరికట్టుటకు,
మాకు వలయు అంతరాధ్యాత్మిక శక్తి నొసంగుము,
మా హృదయ ఫలకములను సద్గుణములతో నింపివేయుము,
కామ, క్రోధ, లోభ, ద్వేషముల బారినుండి మమ్ము తప్పింపుము,
ఈ సర్వనామ రూపములలో నిన్ను సేవింపనిమ్ము,
ఈ సర్వనామ రూపములలో నిన్ను తిలకింపనిమ్ము,
నిన్ను సదా స్మరించుకొననిమ్ము,
నీ లీలలు సదా గానము చేయనిమ్ము.
నీ నామము సదా మా పెదిమలపై నుండనిమ్ము,
నీలో మమ్ము సదా వసింపనిమ్ము, నీకన్న మాకు వేరేదిక్కు కలదా
అభీష్టములిచ్చి రక్షించుము, రక్షించుము, రక్షించుము,
సర్వజగదుపకారముగా నూరేండ్లు మమ్ము బెంచుము.
ధర్మమునుండి మమ్మె జారిపోనీకుము,
నిన్ను దెలిసి వర్ణింపనేరను.

ఓం తత్సత్.

లలితాంబికా ప్రింటర్స్, ఇన్నీసుపేట, రాజమండ్రి. ఫోన్ : 71079